# సూర్య

www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 25 డిసెంబర్ 2024 : పేజీలు 8



## టిడ్కో ఇళ్లను రద్దు చేయడంతో
# లబ్ధిదారులంతా రోడ్డున పడ్డారు

టిడిపి హయాంలో టిడ్కో ఇల్లు పూర్తి చేస్తాం - పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి బీటెక్ రవి తోనే సాధ్యం

పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి

వార్త 6లో






## ఉజ్వల భవిష్యత్ ప్రణాళిక
# స్వర్ణాంధ్ర విజన్ ఏ - 2047



**అన్నమయ్య జిల్లా దశా దిశలను మార్చనున్న స్వర్ణ ఆంధ్ర విజన్ ప్రణాళికలు**

**రాష్ట్ర విజన్‌లో ఐదు అంశాలలో జిల్లాకు ప్రాధాన్యత ...ఆరోగ్యం, సంపద, సంతోషమే లక్ష్యం**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రస్థానంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ కొత్త చరిత్రకు నాంది పలుకుతోంది. దేశంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా చేసే క్రమంలో... రాష్ట్రం మరియు జిల్లాల యొక్క దశా దిశలు మార్చే విధంగా విజన్-2047 పెను మార్పులు తీసుకురాబోతుందని చెప్పవచ్చు. డిసెంబర్ 13న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-2047 విజన్ (దార్శ నిక) పత్రాన్ని ఆవిష్కరించారు. ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి, పర్యావరణ సుస్థిరతపై దృష్టి సారించి ఆంధ్రప్రదేశ్ కొత్త శిఖరాలకు ఎదగడానికి ఒక రోడ్ మ్యాప్‌ను స్వర్ణ ఆంధ్ర విజన్ 2047లో పొందుపరిచారు. రాబోయే ఐదేళ్లలో... పేదరికం లేని సమాజం, వార్షి కంగా 15శాతం వృద్ధి సాధన, 2047 నాటికి





నూరు శాతం అక్షరాస్యత, ప్రజల సగటు ఆయువు ప్రమాణాన్ని 85 ఏళ్లకు పెంచడం, నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్కు, ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ప్రెన్యూర్, ప్రజలు, ప్రభుత్వం, ప్రవేట్ భాగ స్వామ్యంతో సుస్థిరాభివృద్ధి సాధించడం వంటి సమున్నత లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం విజన్ -2047 విడుదల చేసింది. మహిళల సాధికా రత, శ్రేయస్సు, భద్రతకు పెద్ద పీట వేశారు. వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కు భరోసా ఇస్తూ, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు విస్తృత ప్రాధా న్యతనిస్తూ విజన్‌లో రూపకల్పన చేశారు. “వికసిత్ భారత్” స్ఫూర్తిని అందిపుచ్చు కొని... ఇతర రాష్ట్రాలకు దీటుగా అభి వృద్ధి లో వేగంగా ముందుకు వెళ్లడం, సంక్షే మం తో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా విస్తృత కసరత్తు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఈ విజన్ పత్రాన్ని విడుదల చేసింది. 2047 నాటికి రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ పేదరికం నుంచి బయటపడి సంపన్నులు కావాలనేది విజన్ 2047 ప్రథమ అంశం. అట్టడుగు వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేయ టం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబం లోనూ ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్న దానికి అనుగుణంగా కార్యాచరణ 4లో

## కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు సబ్ జైలులు విజిట్




జమ్మలమడుగు,ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప శ్రీదేవి వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ కమలాపురం, జమ్మలమడుగు మరియు ప్రొద్దుటూరు సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను విజిట్ చేయడం 2లో

## తండ్రి సమాధి వద్ద నివాళులర్పించిన మాజీ సిఎం వైఎస్ జగన్..

**ముందస్తు క్రిస్మస్ ప్రార్థనల్లో వైయస్ జగన్ కుటుంబ సభ్యులు - కార్యకర్తలతో ఆప్యాయ పలకరింపు**

**హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, వైసీపీ నేతలు**

వేంపల్లి,మేజర్‌న్యూస్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద ఆయన తనయుడు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘనమైన నివాళులు అర్పించారు ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందుకు బెంగళూరు నుండి ప్రత్యేక హెలికాప్టర్లో నిన్న ఉదయం 11 గంటల ప్రాంతంలో ఇడుపులపాయ చేరుకున్నారు. వైయస్ జగన్‌కు కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుధీర్ రెడ్డి, దుగ్గాయపల్లి మల్లికార్జున్‌రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుండి నేరుగా వైయస్సార్ ఘాట్ వద్దకు చేరుకున్న వైఎస్ జగన్ తండ్రి సమాధి వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు అనంతరం వైయస్సార్ గాడ్ ఆవరణంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కాసేపు విశ్రాంతి విశ్రాంతిభవనం కి వెళ్లి అటు నుండి నేరుగా నెమల్ల పార్క్



సమీపంలో ఉన్న ప్రార్థన మందిరంలో కుటుంబ సభ్యులతో కలిసి ముందస్తు క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఫాదర్ నరేష్ ఆధ్వర్యంలో సుమారు గంటపాటు క్రిస్మస్ వేడుకల్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి తల్లి వైయస్ విజయమ్మ, సతీమణి వైయస్ భారతీ రెడ్డిలు 2లో

# అంజన్నకు విశేష పూజలు



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు మండలంలోని పలు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. వేకువ జామునే ప్రధాన అర్చకులు వేదాంతం వినోద్ ఆచార్య సుప్రభాత సేవ చేసి స్వామి వారి మూల విరాట్‌కు పలు అభిషేకాలు, అలంకరణలు వడమాల,ఆకుపూజలు చేశారు. అనంతరం విష్ణు పారాయణం,అష్టోత్తర పూజలు అర్చనలు చేసి మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు పొందారు.

# క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : క్రిస్మస్ పర్వదినాన్ని అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు పులివెందుల పట్టణ పరిధిలోని పలు చర్చిలు విద్యుత్ దీపాలంకారాలతో సుందరంగా ముస్తాబయ్యాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం క్రిస్మస్ పండుగ పర్వదినాన సిఎస్ఐ చర్చి నందు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని సీఎస్ఐ చర్చి నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చర్చి పెద్దలు ఫాదర్స్ మాట్లాడుతూ క్రైస్తవులు అత్యంత ఘనంగా జరుపుకునే పండుగలలో ప్రధానమైన పండుగ క్రిస్మస్ పండుగ నేడు ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు అందరూ ఘనంగా జరుపుకుంటారు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మన దేశంలోనూ చర్చలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తారని చర్చిల వివాహకులు రకరకాల విద్యుత్ దీపాలంకాలతో చర్చిలను అందంగా అలంకరించి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సర్వసిద్ధం అని తెలియజేశారు.

# రాళ్లపల్లె ప్రసాద్ కుటుంబాన్ని ఆదుకుంటాం

### జనసేన పార్టీ జిల్లా ఇంచార్జ్ శ్రీనివాసులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లకు చెందిన రాళ్లపల్లి ప్రసాద్ అనే జనసేన కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని జనసేన పార్టీ జిల్లా ఇన్చార్జి సుంకర శ్రీనివాసులు తెలిపారు.ఆదివారం కడపలో జరిగిన కాపు, బలిజ, తెలగ, ఒంటరి ఆత్మీయ సమావేశానికి పోరుమామిళ్ల నుండి రాళ్లపల్లి ప్రసాద్ హాజరు కావడం జరిగిందని, అక్కడే అతనికి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అక్కడికక్కడే కుప్పకూలడంతో కడప రిమ్స్ తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ రాళ్లపల్లి ప్రసాద్ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ జిల్లా ఇన్చార్జి సుంకర శ్రీనివాసులు ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన పార్తివదేహంపై జనసేన పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల జనసేన పార్టీ నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రబీలో పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పనిసరి


### మండల వ్యవసాయ అధికారి రమేష్




లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని రబీ 2024 లో సాగు చేసిన ప్రతి పంటను ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయధికారి రమేష్ సూచించారు. మంగళవారం పెద్దకూడాల గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిదంగా పెద్దకూడాల గ్రామంలో జరుగుతున్న ఈ పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎటువంటి అవకతవకలు లేకుండా ఖచ్చితంగా పంట నమోదు చేయాలని మండల, జిల్లా, డివిజనల్, రాష్ట్రస్థాయి అధికారులు నమోదు ప్రక్రియను తనిఖీ చేస్తారని ఏవైనా వ్యత్యాసాలు కనిపిస్తే వెంటనే సం బంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటారన్నారు. పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులైవుతారని తెలియచేసారు. మండల వ్యాప్తంగా సుమారు 4500 హెక్టార్లలో వ్యవసాయ మరియు ఉద్యాన పంటలు సాగు లో ఉన్నాయని, రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఈ -పంట నమోదు చేయలని సిబ్బందికి సూచించారు.అలాగే శనగ, వేరుశెనగ, మినుము, పెసర, జొన్న, వరి, ప్రొద్దుతిరుగుడు, నువ్వులు సాగు చేసిన రైతులు ఇంకా ఎవరైనా భీమా కట్టుకొని వారు ఉన్నట్లయితే పంటల భీమా కొరకు ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన వివరించారు.కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు అనువుగా ప్రతిపాదనలు

### రైల్వే డిఆర్ యుయుసి మెంబర్ సహదేవ రెడ్డి



రాజుపాళెం, మేజర్ న్యూస్: ఈ ప్రాంత ప్రయాణికుల రైల్వే సమస్యల పరిష్కారం కోసం, రైతులు పండించిన దిగుబడులను తరలించేందుకు కిసాన్ రైలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు అందిస్తున్నట్లు గుంతకల్ రైల్వే డివిజన్ డిఆర్ యుయుసీ మెంబర్ ఉమ్మడి సహదేవ రెడ్డి తెలిపారు జనవరి 8న గుంతకల్ రైల్వే డివిజన్ లో జరిగే డి ఆర్ యు యు సి సమావేశానికి కొన్ని ప్రతిపాదనలు తయారు చేశామన్నారు రాయలసీమ నుండి కిసాన్ రైలు అందుబాటులో లేని యెడల బెంగళూరు ఢిల్లీ చెన్నై ముంబై తదితర నగరాలకు వెళ్లే ప్యాసింజర్ రైళ్లకు పంట దిగుబడులు తరలించేందుకు అదనపు వ్యాగన్లనుఏర్పాటు చేయాలన్నారు రైతులు పండించిన కూరగాయలు చీనా అరటి పండ్లు నిమ్మకాయలు పప్పు ధాన్యాలు తక్కువ ఖర్చుతో రవాణా సౌకర్యం కల్పించాలని రైల్వే బోర్డు సమావేశంలో తెలుపుతామన్నారు కడప రాజంపేట ఎర్రగుంట్ల ముద్దనూరు తాడిపత్రి గుత్తి గుంతకల్ కర్నూలు వెళ్లే రైళ్లలో పెరిషబుల్ పంటలకు గ్రీన్ బెల్ట్ ఏర్పాటుచేసి ఆలస్యం లేకుండా రైతు దిగుబడులను సరఫరా చేసే విధంగా ఆ రైళ్లకు రాయితీ టికెట్ ధర ఏర్పాటు చేయాలన్నారు తాడిపత్రికడప కర్నూలు నంద్యాల జిల్లాల్లోని సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు బెంగళూరు సిటీ లో ఉన్నందువల్ల వారి కుటుంబ సభ్యులకి అనుగుణంగా మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్ ప్రెస్ రైలును బెంగళూరు వరకు పొడిగించాలన్నారు జమ్మలమడుగు ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్లో త్రాగునీరు ఏర్పాటు , ఇక్కడ రైళ్ల రాకపోకలు రాత్రుల సమయంలో ఉన్నందువల్ల మహిళలు పిల్లల భద్రత కోసం రైల్వే పోలీసు గస్తీ ఏర్పాటు చేయాలన్నారు ప్రొద్దుటూరు జమ్మలమడుగు మీదుగా నంద్యాలకు వెళ్లేందుకు ఉదయం పూట తిరుపతి డెమో రైలు తిప్పాలన్నారు ఈ ప్రాంత ప్రయాణికులు హైదరాబాద్ కు వెళ్లాలంటే ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ కు వెళ్లాల్సి వస్తుందని ప్రొద్దుటూరు జమ్మలమడుగు నంద్యాల గుంతకల్ మీదుగా హైదరాబాద్ కు రైలుఏర్పాటు చేయాలన్నారు ఈ సమస్యలతో పాటు మిగతా విషయాలను కూడా డి ఆర్ యు యు సి సమావేశంలో చర్చిస్తామన్నారు

# తండ్రి సమాధి వద్ద నివాళులర్పించిన మాజీ సిఎం వైఎస్ జగన్..

(మొదటి పేజీ తరువాయి)



కుటుంబ సభ్యులను అందరినీ ఆప్యాయంగా పలకరించి ఒకరికొకరు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.అనంతరం ఇడుపులపాయ ప్రాంగణంలోని అతిథి గృహంలో కడపకు సంబంధించిన వైసిపి కార్పొరేటర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. కార్పొరేటర్లను తెలుగుదేశం పార్టీ నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వైయస్ జగన్ కు కార్పొరేటర్లు వివరించారు. ఎటువంటి ఇబ్బందులు వచ్చిన ఎంపీ అవినాష్ రెడ్డి తీసుకువెళ్లి ధైర్యంగా ఉండాలని అధినేత భరోసా కల్పించారు. అక్కడ నుండి నేరుగా పులివెందుల చేరుకున్నారు రేపు సి ఎస్ ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి,వేంపల్లి జెడ్పీటీసీ రవి కుమార్ రెడ్డి,కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి,మైనార్టీ నాయకులు మునీర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు సబ్ జైలులు విజిట్

(మొదటి పేజీ తరువాయి)

జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయా లను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నా రు, అనంతరం జైలు పరిసరాలను, వంటగదులను, వసతి గదులను, టాయిలెట్లను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే కమలాపురం మండల న్యాయ సమితిని, జమ్మలమడుగు మండల న్యాయ సేవా సమితిని, ప్రొద్దుటూరు మం డల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం, జమ్మలమడుగు మరియు ప్రొద్దుటూర సబ్ జైలుల సూపర్డెంట్ లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

**VIKAS INSTITUTE OF BUSINESS MANAGEMENT**
#7/321-A MOCHAMPETA, KADAPA - 516001
(Approved by AICTE, Affiliated to JNTUA)

**WANTED FACULTY**

Applications are Invited from the eligible candidates for the Post of Professor, Associate Professor and Assistant Professor in **MBA and MCA** Departments.

**Qualifications:- Experience as per AICTE norms**

Interested Candidates can send their applications along with passport size Photograph, xerox copies of candidates and experience details should be reach on or before **28.12.2024** by

mail to:- principalvibm@gmail.com www.vibmcollegekadapa.org

**NOTE:** Selected candidates will be Called for interviews. Cell No. 9885546203

# ముదుపుల వేముల గ్రామం రెవెన్యూ సదస్సులో అర్జీల స్వీకరణ



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలోని ముదుపుల గ్రామంలో ప్రజల, రైతుల సమస్యలపై రెవెన్యూ సదస్సు జరిగింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ముదుపుల గ్రామంలో ఇంచార్జ్ పల్లవోలు హేమచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమా, నోడల్ అఫీసర్ పీలేరు మండలం తహశీల్దార్ భీమేశ్వరరావు రెవెన్యూ, సచివాలయ, పోలీస్ ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, రైతులు దారి, ఇంటి పట్టా, పట్టాదారు పాసుపుస్తకాలు, మ్యుటేషన్ పలు సమస్యలపై క్షేత్రస్థాయిలో అర్జీలు లిఖిత పూర్వకంగా ఇవ్వడంతో స్వీకరించిన తహశీల్దారు భీమేశ్వరరావు భూ సమస్యలు గ్రామ సమస్యలు 45 రోజుల్లో సమస్య పరిష్కార మార్గం చూపు తామని ఆయన రైతులకు తెలియజేశారు. కోర్టు భూ వివాదాలు, భాగ పరిష్కారాలు మా పరిధిలో లేవని ఆయన తెలియజేశారు. కార్యాలయా లకు వెళ్లకుండా తమ తమ గ్రామాల్లో రెవిన్యూ సదస్సుల ద్వార సమస్యకు పరిష్కారం చూపించ డానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని వారు తెలియ జేశారు. డిసెంబర్ 6 నుండి జనవరి 8 వరకు ఈ రెవిన్యూ సదస్సులు మండల వ్యాప్తంగా జరుగు తాయని దీన్ని ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రజలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని రెవెన్యూ అధికారులకు వారి వారి సమస్యలపై అర్జీలు అందించారు.


# శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, మేజర్ న్యూస్ : జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలం, దేవళంపేట గ్రామంలో జరిగే రెవెన్యూ సదస్సులకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, 22 భూముల అక్రమాలతో పాటు, పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆన్లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువు లోగా సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని భూ బాధితులందరూ రెవెన్యూ సదస్సులలో పాల్గొని తమ సమస్యలు పరిష్కరించు కోవచ్చునన్నారు. ఈ సందర్భంగా మంత్రి బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు.

# సుధాకర్ యాదవ్ తండ్రిని పరామర్శించిన మంత్రి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో నివాసం ఉంటున్న సుధాకర్ యాదవ్ తండ్రిను మంగళ వారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎస్ఎన్ కాలనీలోకి వెళ్ళగానే అక్కడ ప్రజలు పలు సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు సమర్పిం చారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తా మని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, మేజర్‌న్యూస్ : చిన్నమండెం మండలం, ముండ్ల వాండ్ల కోట పల్లిలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్ట డం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం కేశపురం గ్రామంలో నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ప్రతి గ్రామంలో నూతన బోర్లు వేసి మోటార్లు బిగించి గ్రామాలకు నేటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయరాదు



చిన్నమండెం, మేజర్ న్యూస్ : అధికారులు ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అప్పటికప్పుడే పరిష్కరిం చాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి వీఆర్వో నుంచి తాసిల్దార్ వరకు గ్రామాలలో పర్యటించి భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాలో ప్రతి పేదవాడి సమస్య పరిష్కారమే లక్ష్యంగా అధికా రులు పనిచేయాలన్నారు. మంగళవారం మంత్రి నివాసం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమా నికి జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజ లు హాజరై మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ మంత్రి ఓపికగా విని వీటి పరిష్కారానికి చర్యలు చేపడ తామని బాధితులకు హామీ ఇచ్చారు.

# డిజిటల్ సౌలభ్యాలను వినియోగించుకోవాలి

## జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రఘురాం




రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ : వినియోగ దారులు వర్చువల్ విచారణలు డిజిటల్ సౌలభ్యాలను వినియో గించు కోవాలని జిల్లా పౌరసర ఫరాల శాఖ అధికారి రఘురాం పేర్కొన్నారు. మంగళవారం ఉదయం అన్నమయ్య జిల్లా రాయచోటిలో జాతీయ వినియోగదారుల దినోత్స వం - 2024ను సాయి ఇంజనీరింగ్ కళాశాలలోనిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి రఘురాం మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా వినియోగదారుల రక్షణ చట్టం డిసెంబర్ 24, 1986 నాడు చట్టరూపం దాల్చిందన్నారు. అనంతరం వినియోగదారుల రక్షణ చట్టం - 2019ని 20 జూలై 2020 నుండి అమలులోకి తెచ్చిందని పేర్కొ న్నారు. ఈ చట్టం ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయాన్ని పొందడానికి వారి సమస్యలను పరిష్కరించడానికి నిబంధనలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2020 నవంబర్ 6 నుండి అన్ని న్యాయస్థానాలు వర్చువల్ మోడ్‌కు మారడానికి అనుమతించబడినదని తెలిపారు. న్యాయ స్థానాలు ఉపయోగించే వర్చువల్ పద్ధతి ద్వారా సమస్య లకు పరిష్కారం పొందగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య, జిల్లావిద్యాశాఖ అధికారిసుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో బోయినపల్లి బూత్ కమిటీ ఎన్నిక

## పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్‌న్యూస్ రాజంపేటలోని బోయినపల్లి గ్రామంలో ఉన్న 124,125 పోలింగ్ బూతుల్లో బిజెపి పోలింగ్ బూత్ కమిటీని నియ మించడం జరిగింది. అధ్యక్షులుగా భీమిశెట్టి పురుషోత్తమరావు మరియు పి పవన్ కుమార్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పార్టీకి సంస్థగతంగా బూత్ కమిటీలు పటిష్టంగా ఉంటేనే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు మరియు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలవడానికి ఎంతో దోహదపడతాయని దేశంలో వేరే రాజకీయ పార్టీలకు భిన్నంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వము క్రియాశీలక సభ్యత్వము బూత్ కమిటీల ఎన్నిక అనంతరం మండల కమిటీల ఎన్నిక అనంతరం జిల్లా రాష్ట్ర జాతీయ కమిటీ ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్యహితంగా ఎన్నుకోవడం ఒక్క బీజేపీ లోనే ఇది సాధ్యమని వారన్నారు కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పునగాని పాపయ్య బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరి ప్రసాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బిజెపి నాయకులు రమణా ఒడ్డి రమేష్ భీమిశెట్టి వెంకటయ్య పుల్లయ్య జింక వెంకటసుబ్బయ్య బోడిచర్ల వెంకటసుబ్బయ్య బి చిన్న నూకల శ్రీనివాసులు బాల పాల్గొన్నారు.

# పోస్టర్ల ఆవిష్కరణ




మదనపల్లె, మేజర్‌న్యూస్ : విద్యుత్ ఛార్జీల బాదుడుపై ఈ నెల 27న నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు మదనపల్లె నియోజకవర్గం వైసీసీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం నిరసన కార్యక్రమ గోడపత్రికలను వైసీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు గుప్పించిన కూటమి ప్రభుత్వ పెద్దలు అధికారంలోకి వచ్చి ఆర్నెల్లు పూర్తవు తున్న హామీలను అమలు చేయకపోగా విద్యుత్ ఛార్జీలను అమాంతం పెంచడం,ఎస్సీ కాలనీల్లో విద్యుత్ కనెక్షన్లు తొలగించడం, చేనేతలకు విద్యుత్ రాయితీ అందకుండా చేశారని విమర్శలు గుప్పించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల 27న విద్యుత్ ఛార్జీల బాదుడే బాదుడుపై పోరాటం చేస్తున్నామన్నారు. నియోజక వర్గంలో ర్యాలీలు నిర్వహించడంతోపాటు విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, రమేష్,చరణ్,మునిశేఖర్, వేణు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్‌బాబు, జబ్బార్, యాసిన్ పాల్గొన్నారు

# మిట్స్ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం



కురబలకోట,మేజర్ న్యూస్: మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల) నందు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరు గా పనిచేస్తున్న మొహమ్మద్ షకీబ్‌కు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అలీఘర్ ముస్లిం యూని వర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళ వారం ఆయన మాట్లాడుతూ (యాన్ ఎఫిసి యెంట్ ఎంసెంబ్లీ డీప్ లెర్నింగ్ మోడల్ ఫర్ ఎస్టిమేషన్ అండ్ ఫోరేకేస్టింగ్ ఆఫ్ టైమ్ సిరీస్ డేటా) అనే అంశంపై చేసిన పరిశోధనను గాను డాక్టరేట్‌ను అందిం చి నట్లు ఆయన అన్నారు. మొహమ్మద్ షకీబ్‌ను కరెస్పాండంట్ డాక్టర్ విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్, విభాగాధిపతి డాక్టర్ నవీన్‌కుమార్ అభినందనలు తెలియ జేశారు.

ప్రణాళిక ప్రవేశపెట్టనున్నారు. తద్వారా ప్రస్తుత కుటుంబం తలసరి ఆదాయం రూ.2.70 లక్షలు ఉంటే 2047 నాటికి 36 లక్షలకు పెరుగుతుందని అంచనా. దీన్ని సాకారం చేసే దిశగా 10 సూత్రాల అంశాలతో విజన్‌లో ప్రణాళికలు రూపొందించారు.

**అవి...**

1. పేదరికం లేని సమాజం, 2. ఉపాధి, ఉద్యోగ కల్పన, 3. నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, 4. నీటి భద్రత, 5. సాగులో అధునాతన సాంకేతికత, 6. ప్రపంచ స్థాయి అత్యుత్తమ లాజిస్టిక్స్, 7. వ్యయ నియంత్రణ, ఇంధన వనరుల వినియోగం, 8. నాణ్యమైన ఉత్పత్తులు, 9. స్వచ్ఛ ఆంధ్ర, 10. అన్ని రంగాల్లో విస్తృత సాంకేతికత(డీప్ టెక్)

## అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఐదు అంశాలలో ప్రాధాన్యత:

జిల్లాల భౌగోళిక, నైసర్గిక స్వరూపాలను, వనరులను, వృద్ధి చేయ గల అంశాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి బాటలో పయనించేందుకు తగిన ప్రాధాన్యత అంశాలలో ఆయా జిల్లాలకు విజన్‌లో ప్రాముఖ్యతను ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాకు సంబంధించి క్రింద పేర్కొన్న 5 అంశాలలో విజన్-2047లో ప్రాధాన్యత ఇచ్చారు.

### 1. సహజ వనరుల నిర్వహణ(నాచురల్ రిసోర్స్ మేనేజ్మెంట్):



జిల్లాలోని సహజ వనరులను కాపాడడం, వృద్ధి చేయడం, గ్రీన్ కవర్ పెంపొందించడం ప్రధాన ఉద్దేశం. పట్టణ, గ్రామీ ణ ప్రాంతాలలో అటవీ పెంపకం పద్ధతులు ప్రోత్సహించడం. పర్యావరణ అభివృద్ధి కమిటీలు, కమ్యూనిటీ ఆధారిత సహజ వ్యవసాయం ద్వారా గ్రీన్ కవర్ విస్తరించడం. కరువు నిరోధక పంటల సాగు పెంచడం. వ్యవసాయ అటవీ, నాన్ ఫారెస్ట్ మార్పిడి ప్రాంతాలు బహిరంగ అరణ్య ప్రాంతంలోకి తీసుకురావడం. పచ్చని ప్రదేశాలు, పట్టణ అడవులు, నిలువు అడవుల ఏకీకరణ ద్వారా పట్టణ గ్రీన్ కవర్ అభివృద్ధి పరచడం. పట్టణ ప్రణాళికలో అవెన్యూ ప్లాంటేషన్లు చేర్చడం ద్వారా పట్టణ ఉష్ణోష్ణ స్థితి ప్రభావాన్ని తగ్గించడం. గాలి నాణ్యతను మెరుగుపరచడం. నీటి సంరక్షణ, వర్షపు నీటి సంరక్షణ చర్యలను ప్రోత్సహించడం. ఫారంపాండులు, కందకాలు, జలాశయాల నిర్వహణ గ్రామాలు పట్టణాలలో పైకప్పు మీద వర్షం నీరు హార్వెస్టింగ్ నిర్మాణాలు పెంపొందించడం. వాటర్ షెడ్ అభివృద్ధి, భూగర్భ జలాల రీఛార్జ్ వ్యవస్థలతో సమీకృత నీటి నిర్వహణ. నీటి నిర్వహణకు డ్రిప్ ద్వారా సాగు ప్రోత్సహించడం. డ్యాములు కాలువల నీటిని మరింత స్థిరమైన పద్ధతులతో నిర్వహించడం. నేల ఆరోగ్యాన్ని మెరుగు పరిచే చర్యలపై దృష్టి కేంద్రీకరించి నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడం.

# ఉజ్వల భవిష్యత్ ప్రణాళిక స్వర్ణ ఆంధ్ర విజన్‌ఏ2047

### 2. ప్రాధాన్య పంటలు, ఉత్పత్తులకు ప్రోత్సాహం:




అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలను ఒక రీజియన్‌గా పరిగణించి అక్కడ సాగుతున్న ప్రాధాన్యత పంటల ఉత్పత్తులను పెంచడమే లక్ష్యం. విభిన్న పునరుత్పత్తి వ్యవసాయానికి చేయూత నివ్వడం.100శాతం చిన్న రైతులు, కనీసం 40శాతం మధ్యస్థ పెద్ద రైతులకు కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ అమలు దత్తత చేయడం. విభిన్న ఆదాయ వనరుల అభివృద్ధి చర్యల ద్వారా అందరికీ ఆహార భద్రత కల్పించడం. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలో ప్రాధాన్యతగా సాగుతున్న అరటి, మామిడి, టమోటా, డైరీ ఉత్పత్తు లను భవిష్యత్తులో పెద్ద ఎత్తున ప్రోత్సహించడం జరుగుతుంది. అన్ని వ్యవ సాయ ఉద్యాన పంటలలో వాతావరణాన్ని తట్టుకునే సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తారు. అగ్రి ఎక్స్పోర్ట్ ఫుడ్ పార్కులు ఏర్పాటు. ఎన్ఏబీఎల్ గుర్తింపు పొందిన టెస్టింగ్ ల్యాబ్స్ ఏర్పాటు. ప్యాక్‌హౌస్‌లు, ప్రాసెసింగ్ యూని ట్ల స్థాపన. ఉద్యాన పట్టు వ్యవసాయం వంటి రంగాలకు మెరుగైన ప్రోత్సా హంతో పాటు ఆదాయ వైవిధ్యం మెరుగైన రైతు సంక్షేమం పెంచడం ప్రధాన ఉద్దేశం.

పశువుల పెంపకం, పంట ఉత్పత్తిని పూర్తిచేసే ఏకీకృత వ్యవస్థలను ప్రోత్సహించడం. ఉదాహరణకు పంట అవశేషాలు వంటి ఉప ఉత్పత్తులను పశుగ్రాసంగా ఉపయోగించడం ద్వారా వ్యర్థాలను తగ్గించడం, దానా ఖర్చులను తగ్గించడం, వ్యవసాయ స్థిరత్వాన్ని పెంపొందిం చడమే ప్రధాన ఉద్దేశం. పశువుల పెంపకం పద్ధతులు, జంతు ఆరోగ్య నిర్వహణ పోషకాహారం విషయాలలో పశువుల నిర్వహణకు ఆర్థిక మద్దతుశిక్షణ ఇస్తారు. పశువులపై ఎంటర్ప్రైజ్ అభివృద్ధి పరచడానికి రుణాలు అందజేస్తారు.


అలాగే ఆధునిక సాంకేతికత పద్ధతులను రైతులకు పరిచయం చేసి లాభసాటిగా మార్చాలని నిర్ణయించారు. పంటకోత అనంతరం నష్టాలు తగ్గించేందుకు ఏఐ, ఐఓటి, రోబోటిక్స్ డ్రోన్ల వినియోగం పెరగాలని విజన్ 2047 సూచించింది. చిన్న రైతులకు డిజిటల్ సేవలు, మైక్రో క్రెడిట్ సౌకర్యాలు, పంటల బీమా, రియల్ టైం రాయితీలను అందించనున్నారు. దీంతో రైతు లాభదాయకంగా మారడానికి అవకాశాలు ఉంటాయి. రానున్న కాలంలో దేశ రవాణా మొత్తం లాజిస్టిక్ మీద ఆధారపడి ఉంటుంది. ఈ రంగంలో యువతకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని విజన్‌లో అంచనా వేశారు.

### 3. పర్యాటకం:



జిల్లా నందలి హార్సిలీ హిల్స్‌ను విశ్రాంతి, సాహసం మరియు వినోదం కలిగించే విధంగా భవిష్యత్తు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పర్యాటకాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా... ప్రాధాన్యత విభాగాలలో యాంకర్ హబ్‌లు, తీమాటిక్ సర్క్యూట్లు ఏర్పాటు చేస్తారు. ఆతిథ్యం, వసతి రంగాలను మెరుగుపరచడం, ప్రపంచ స్థాయి సర్వీస్ డెలివరీ ఏర్పాటు చేసుకోవడం లక్ష్యం.

### 4. పర్యాటక విభాగాలలో మేజర్ సర్క్యూట్స్:




ప్రాధాన్యత గల పర్యాటక విభాగాలలో అభివృద్ధి కోసం ఎక్కువగా టూరిజం సర్క్యూట్లు ఏర్పాటు చేయడం. జిల్లా నందలి ప్రముఖ దర్శనీయ స్థలాలను సందర్శించేలా రూట్ మ్యాప్ ప్రణాళికలు అమలు చేయడం. బలమైన రవాణా, నెట్వర్క్ లను నిర్మించడం ద్వారా సందర్శకుల సంఖ్యను పెంచడం. 2047 నాటికి.. సమర్థవంతమైన సాంకేతికత ఇంటిగ్రే టెడ్ మల్టీ మోడల్ కనెక్టివిటీల ద్వారా అన్ని పర్యాటక ప్రాంతాలను కలపడం.

### 5. ఎకో టూరిజం సర్క్యూట్స్:




కర్నూలు-నెల్లూరు సర్క్యూట్‌లో భాగంగా.... అన్నమయ్య, తిరుపతి, నెల్లూరు, వైయస్సార్, నంద్యాల, కర్నూలు ప్రాంతాలను ఎకో టూరిజం ద్వారా అభివృద్ధి పరచడం ప్రధాన ఉద్దేశం. పర్యాటక రంగంలో బహుళ క్రమ శిక్షణ నైపుణ్యం మరియు డిగ్రీ సర్టిఫికేషన్లను ఏర్పాటు చేసుకోవడం మరియు ప్రోత్సహించడం. ఎకో టూరిజంలో బ్యాచిలర్స్ డిజిటల్ టూరిజంలో సర్టిఫికే షన్ కోర్సులను ప్రోత్సహించడం.



## జిల్లా సుస్థిర అభివృద్ధికి విజన్-2047: కలెక్టర్ శ్రీధర్ చామకూరి

జిల్లా సుస్థిర అభివృద్ధికి విజన్-2047 ఒక రోడ్డు మ్యాప్‌లా ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. వివిధ వర్గాల ప్రజల సలహాలు సూచనలు తీసుకోవడంతో పాటు పారిశ్రామికవేత్తలు, నీతి అయోగ్, వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపి, అమలులో ఉన్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసి విస్తృత కసరత్తు తర్వాత రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర 2047 ఆవిష్కరించింది. ఏఐ, డీప్‌టెక్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, నిరుద్యోగాన్ని రూపుమాపడం, సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడం కోసం లక్ష్యాలను నిర్దేశించుకోవడంతో పాటు వాటికి స్పష్టమైన కార్యాచరణను కూడా విజన్‌లో పొందుపరిచారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించి సహజ వనరుల నిర్వహణ, ప్రాధాన్యత పంటలు, వాటి ఉత్పత్తులు పెంపొందించడం, పర్యాటక అభివృద్ధి, పర్యాటక విభాగాలలో మేజర్ సర్క్యూట్స్, ఎకో టూరిజం అభివృద్ధి చేయగల అంశాలకు విజన్ 2047లో కార్యాచరణను పొందుపరి చారు. సమున్నత లక్ష్యాలు, దీర్ఘకాలిక వ్యూహాలతో 2047 నాటికి అన్నమయ్య జిల్లా సుస్థిర అభివృద్ధి సాధిస్తుంది. ఈ మహోన్నత లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

## రాజు హైస్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



రాజంపేట,మేజర్ న్యూస్ రాజంపేట పట్టణంలోని రాజు హైస్కూల్‌లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల సిఈఓ రఘురామరాజు, హెచ్ఎం మోహన్ రెడ్డి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి విద్యార్థులకు తినిపించి పండుగసంతోషాన్ని పంచుకున్నారు. ఇదిలా ఉంటే పలువురు విద్యార్దులు క్రిస్మస్ తాత వేషధారణతో అలరించారు. ఇంకొంత మంది విద్యార్థులు క్రీస్తు జనన ఆవశ్యకతను తెలియచేసే నాటక ప్రదర్శన చేశారు. అనంతరం రఘురామరామరాజు, మోహన్‌రెడ్డి మాట్లాడుతూ శత్రువును కూడా ప్రేమింపబడాలన్నదే క్రీస్తు సందేశం అన్నారు. తనను తాను తగ్గించు కున్న వాడు హెచ్చింపబడునని క్రీస్తు సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి, రతిదేవి, రాజేశ్వరి, మాలతి, చందన, సోని పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం టి కమ్మ పల్లి పంచాయతీలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రబీకు సంబంధించి ఈ పంట నమోదు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు పొలంలో ఎంఏవో ఆధ్వర్యంలో ఈ పంట నమోదు చేయించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ మండల ఇన్చార్జి పి. మస్తాన్ మాట్లాడుతూ రైతులందరూ ఈ పంట నమోదు చేయించుకోవడం, ప్రతి రైతు కూడా పకృతి వ్యవసాయం చేయాలని రైతులకు చెప్పడం జరిగింది. ద్రవ జీవామృతం ఘనజీవామృతం కషాయాలు వాడడం వలన ఖర్చులు తగ్గించుకొని ఆదాయాన్ని పెంచుకోవచ్చు అని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, దిలీప్ కుమార్ మరియు రైతులు పకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## శ్రీ నలంద పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



సిద్దవటం మేజర్ న్యూస్ మండలంలోని శ్రీ నలంద పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకట సుబ్బయ్య తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్ డేవిడ్ విజయానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వీరు మాట్లాడుతూ జీసస్ యొక్క జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్ 25వ తేదీన దేశవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని వారన్నారు. జీసస్ జీవన విధానము వారు ప్రజలకు చెప్పిన సూక్తులను వివరించారు. కేక్‌ను కూడా కట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లలిత ,బాబు, వైశాలి తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేదాస్ పబ్లిక్ స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

### పలు వేషధారణలో విద్యార్థులు



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వేదాస్ పబ్లిక్ స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు, విద్యార్థిని విద్యార్థులు పలు వేషధారణలో అలరించారు, మరియా, క్రీస్తు, క్రిస్మస్ తాత, దూతలు, గొల్లలు, రాజు బటుల వేషాలు చూడ చక్కనిగా ఉన్నాయి, క్రిస్మస్ వేడుకలలో నాటికలు, డాన్స్ ప్రదర్శనలు చక్కగా చేశారు, ఈ సందర్భంగా కరస్పాండెంట్ దిలీప్ రెడ్డి, ప్రిన్సిపాల్ ధర్మ ధీరజ్ కుమార్ లు మాట్లాడుతూ క్రిస్మస్ ముందస్తు వేడుకలు నిర్వహించడం జరిగిందని విద్యార్థినీ విద్యార్థుల చేత పలు వేషధారణ వేపించి విద్యార్థులను ఉత్సాహంగా ఉంచడం జరిగిందన్నారు, వేషధారణలో చూడచక్కగా ఉన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో వేదాస్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సింహాద్రిపురం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ఐ పీ ఎస్ జి ఎం-2024 ఉమ్మడి కడప జిల్లా స్థాయి క్రీడల పోటీలలో సింహాద్రిపురం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల విజయం చాటుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రొద్దుటూరులో నిర్వహించిన ఐపిఎస్‌జిఎమ్-2024 జిల్లా సమావేశంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్, సింహాద్రిపురం విద్యార్థులు అనేక విభాగాల్లో ప్రతిభ చూపి ప్రథమ స్థానాలు సాధించారు. లిడిస్కస్ త్రో:లి వై. కౌశిక్ కుమార్ రెడ్డి - ప్రథమ బహుమతి, వాలీబాల్‌లి : సింహాద్రిపురం జట్టు - విజేతలు 100మీ రిలే : డి. వర్ధన్, ఇ. భరత్, ఏ. స్టాలిన్, ఎం మధుసూదన్. - రెండవ బహుమతి, 200మీ పరుగు : డి. వర్ధన్ - రెండవ బహుమతి, షాట్‌పుట్ : సి. కార్తిక్ రెడ్డి - మూడవ బహుమతి, 100మీ పరుగు : డి. వర్ధన్ - మూడవ బహుమతి, లాంగ్ జంప్ : సి. కార్తిక్ రెడ్డి - మూడవ బహుమతి, బహుమతులను ప్రొద్దుటూరు డిఎస్పి శ్రీ భకవస్తలం అందజేశారు. ప్రిన్సిపల్ కె. తాటాజి విద్యార్థులను అభినందించారు. శ్రీ సి. జగన్ మోహన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్, విద్యార్థులకు చక్కటి మార్గదర్శకత్వం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ విజయాలు మా విద్యార్థుల కృషి, ప్రతిభను ప్రతిబింబిస్తున్నాయి.

## ప్రజా సమస్యల కోసం పోరాడుతా

### ప్రతి నాయకునికి కార్యకర్తకు తోడుగా ఉంటా
### ప్రజా దర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల కోసం ఎటువంటి సమస్య ఎదురైనా ప్రతి నాయకునికి కార్యకర్తకు తోడుగా అండగా నిలుస్తానని ప్రజా దర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తన నివాసం వద్దకు వచ్చిన నాయకులు కార్యకర్తలను ఆప్యాయంగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ సమస్యల పరిష్కార మార్గానికి అడుగులు వేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని, అంతేకాకుండా వైసిపి కార్యకర్తలపై రాష్ట్రవ్యాప్తంగా దాడులు చేపట్టి అక్రమంగా కేసులు పెట్టడం జరుగుతుందని, వీటన్నిటిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు రోజుల్లో ప్రజలే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి స్వస్తి పలుకుతారని, వైసిపి కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రతి కార్యకర్తను నాయకులని వైకాపా పార్టీ తోడుగా అండగా నిలుస్తుందని భరోసా కల్పిస్తూ, క్రిస్మస్ పండగ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్కరూ జగనన్న కలవ వచ్చునని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

### జనసేన పార్టీ నాయకుడు అతికారి కృష్ణ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఆదివారం కడప నగరంలోని మేడా కళ్యాణ మండపంలో జరిగిన బలిజ, కాపు ఆత్మీయ సమ్మేళనంలో పోరుమామిళ్లకు చెందిన జనసేన పార్టీ కార్యకర్త రాళ్లపల్లి ప్రసాద్ బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందడం జరిగినది. విషయం తెలుసుకున్న ఉమ్మడి కడపజిల్లా జనసేన పార్టీ నాయకులు అతికారి క్రిష్ణ కార్యకర్త జనసైనికుడు ప్రసాద్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ జనసైనికుడు మృతి చెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అతికారికృష్ణ ఆయన అనుచరులను పోరుమామిళ్ళకు పంపించి ప్రసాద్ మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి మంగళవారం 20.000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ అభిమానులు అవ్వారు రవిశంకర్, దేరంగుల శ్రీకాంత్, చలపాటి చంద్ర, బోరెడ్డి గంగిరెడ్డి రాయల్, పేరూరి కొండయ్య, నూకల రమేష్, బద్వేలు, పోరుమామిళ్ళ జనసేన నాయకులు చెన్నంశెటి సుబ్బారాయుడు, కొంకుల రమేష్ దద్దం వెంకటేశ్వర్లు, శ్రీ రాయలసేవా సమితి సభ్యులు బద్వేల్ బలిజ సంఘం సభ్యులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటలో చీడపీడల- రసం పీల్చే పురుగులు నివారణకు చర్యలు

### వ్యవసాయ అధికారి జి నాగలక్ష్మి



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల మండలంలోని చిన్న రంగాపురం గ్రామం లో ఆహారం మరియు పోషకాల భద్రత మరియు పంట నూనెలు నూనె గింజలు జాతీయ యంత్రం 2024-25 రైతు పేరు సాంబశివారెడ్డి వేరుశనగ పొలము రెండు ఎకరాల్లో నిర్వహిం చడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పులివెందుల మండలం జి నాగలక్ష్మి రైతులతో పాటు వేరుశనగ పంట లో చీడపీడలు గమనించడం జరిగినది. రసం పీల్చే పురుగులు నివారణకు పసుపుపచ్చ పల్లాలు ఎకరానికి 25 చొప్పున పెట్టుకోవాలని దీనివలన రసం పిలిచే పురుగుల ఉధృతుని తగ్గించుకోవచ్చని తెలియజేయడం జరిగినది. వేరు కుళ్ళు నివారణకు విత్తనం నాటుకుంటున్నాప్పుడే విత్తన శుద్ధి మ్యాన్ క్లోజ్ మూడు గ్రాములు లేదా టేబు కొనసాల్ ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. అలాగే పొగాకు లద్దె పురుగు నివారణకు 80 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేసుకోవడం వలన పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చని తెలియజేయడం జరిగినది.


## వేంపల్లి రాజా కుటుంబానికి టాటా లైఫ్ ఇన్సూరెన్స్ ఒక కోటి 90 లక్షల రూపాయల క్లెయిమ్




వేంపల్లి, మేజర్‌న్యూస్ : ఈ ఏడాది నిర్వహించిన గణేష్ నిమజ్జనంలో చోటు చేసుకున్న ప్రమాదం కారణంగా వేంపల్లి కు చెందిన లిజరిపిటి రాజా అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించాడు. అతను టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఒక కోటి 90 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాను కలిగి ఉన్నాడు .ఈరోజు కడప బ్రాంచ్ నుంచి బ్రాంచ్ మేనేజర్ దుర్గాప్రసాద్ సీనియర్ లీడర్ నాగమల్లారెడ్డి , లీడర్లు శివ ఉమేష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మరియు నరేంద్ర రెడ్డి ,మరియు అడ్వైజర్లు భరణి , రవితేజ వారి ఇంటి వద్ద వారి భార్య మరియు పిల్లలకి ఒక కోటి 90 లక్షల రూపాయల చెక్కును అందించారు.ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ పై అవగాహన ఉండాలని ప్రమాదవశాత్తు మరణించినప్పుడు యజమాని లేని లోటు కనీసం ఇన్సూరెన్స్ ద్వారా వారి కుటుంబం అవసరాల కోసం ఉపయోగపడుతుందని వారు అన్నారు

## ఈశ్వరి దేవి అమ్మవారి ఆలయ అభివృద్ధికి పది లక్షల విరాళం

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: జగన్మాత ఈశ్వరి మహాదేవి ఆలయ అభివృద్ధికి బ్రహ్మంగారిమఠం మండలానికి డి .అగ్రహారం గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు, పారిశ్రామికవేత్త కానాల మల్లికార్జున రెడ్డి పది లక్షల విరాళాన్ని ఈశ్వరి మహాదేవి ఆరాధన గురు పూజ మహోత్సవం సందర్భంగా మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర శివకుమార్ స్వాముల వారికి అందజేశారు ఈ సందర్భంగా 10 లక్షల విరాళాన్ని అందజేసిన కానాల మల్లికార్జున రెడ్డి దంపతులను మఠాధిపతులు శాలువ పూలమాలతో సన్మానించి వారికి జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారి ఆశీర్వచనాలను ఎల్లవేళలా ఉండాలని వారు ఆశీర్వదించారు. ఈ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు మండల నాయకులు సాంబశివారెడ్డి పూజా శివ యాదవ్, మేకల సుధాకర్ నాగయ్య శివ శ్రీను సూరి తదితరులు పాల్గొన్నారు.



## రామాలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఈఓ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువు మిట్ట రామాలయం అభివృద్ధి కమిటీ శ్రీరామాలయం గుడి నిర్మాణానికి అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖకి గతంలో వినతిపత్రం సమర్పించారు. దీంతో మంగళవారం జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్ గుడి నిర్మించే స్థలాన్ని పరిశీ లిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడి నిర్మాణానికి ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ఇది ఆలయం నిర్మాణానికి అనువైన స్థలమని ఆయన తెలియజేశారు. దేవాదాయ శాఖ నిబంధనలకు లోబడి ఆలయాన్ని నిర్మించు కోవాలని ఆలయ అభివృద్ధి కమిటీ ఆయన సూచించారు.అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ గతంలో ఇక్కడ చిన్నపాటి ఆలయాన్ని నిర్మించామని, అయితే ఆలయానికి స్థలం ఉండడంతో నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇందుకు దేవాదాయ శాఖ అనుమతులు రావడం హర్షణీయ మన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కంచర్ల మల్లికార్జున నాయుడు, కమిటీ సెక్రటరీలు డాన్స్ రెడ్డెప్ప, నాగార్జున, ట్రెజరర్ వెంకటేష్ నాయుడు, గాంధీ, అవుల రమణ, వెంకటేష్ బాబు, వాసుదేవ రెడ్డి,రమణారెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కోడూరు సుమనశ్రీ కి ప్రపంచ రచయిత మహాసభకు ఆహ్వానం



నందలూరు మేజర్ న్యూస్: విజయవాడలో ఈ నెల 28, 29వ తేదీలలో జరగబోతున్న 6వ ప్రపంచ రచయితల మహా సభకు నందలూరు మండలానికి చెందిన ప్రముఖ రచయిత్రి, నాట్యకళాకారిణి కోడూరు సుమనశ్రీ కి 28వ తేదీ సాయంత్రం జరిగే సాంస్కృతిక రంగ ప్రతినిధుల సదస్సులో పాల్గొనుటకు ఆహ్వానం అందినది అని ఆమె తెలిపారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణాజిల్లా రచయితల సంఘం, కేబీఎన్ కళాశాల సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నాయి. ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బా రావు కార్యదర్శి జి.వి.పూర్ణచందు తనకు ఆహ్వానం అందించినట్లు సుమనశ్రీ తెలిపారు. ఈవిషయం పట్ల తెలుగు కళావేదిక, తెలుగు భాషాసంఘ ప్రముఖులు, అఖిల భారతీయతికనృత్యసంస్థాన్ అధ్యక్షులు ఎన్.ఆర్.కే. రాజు, మాజీ ఏజీపీ షేక్ మహ్మదాలీ, జిల్లాకు చెందిన సాహిత్య,సాంస్కృతిక రంగ ప్రముఖులు ఆమెను అభినందించారు. మన కడప జిల్లా నుంచి కార్యక్రమాలలో పాల్గొనబోతున్న ఏకైక మహిళా ప్రతినిధి కోడూరు సూమనశ్రీ కావటం గమనార్హం.

## భూసమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ గ్రామ సభలు




నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలం టంగుటూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కార్యక్రమంలో తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. టంగుటూరు గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు నాయకులు శాలువాతో సత్కరించి పూలమాలవేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భూ హక్కు-భూరక్ష కార్యక్రమం పేరుతో గత వైసీపీ ప్రభుత్వంలో అనేక తప్పులు జరిగాయి అని., ఆ తప్పులను సరిచేసేందుకు రైతులు కార్యాల యాల చుట్టూ తిరిగి ఇబ్బంది పడకుండా కూటమి ప్రభుత్వం అధికారులను గ్రామాల కే పంపుతోంది అని, రెవెన్యూ సదస్సులను నిర్వహించి భూ సమస్యలు పరిష్క రుస్తున్నాయి అని అన్నారు. రెవెన్యూ సదస్సులు పొలం ఉన్న ప్రతీ రైతుకూ ఎంతో ఉపయోగకరం అని. పిటిషనర్లు కుటుంబ ధృవీక రణ పత్రాలు, భూ స్వాధీన ధృవీకరణ పత్రాలు తమ వ్యవసాయ భూములకు సంబంధించి సరి హద్దు వివాదాల పరిష్కారాలను రెవెన్యూ సమావేశాల ద్వారా పొందవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ విజయసాగర్, నందలూరు మండల మాజీ ఎంపీపీ భువన బోయిన నరసయ్య, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, టంగుటూరు ఎంపీటీసీ భువనబోయిన పెంచ లయ్య, మదన్‌మోహనపురం సర్పంచ్ చుక్క యానాది, కోనాపురం ఉపసర్పంచ్ పుల్లయ్య, టంగుటూరు మాజీ ఎంపీ టీసీ అక్బర్ ఖాన్, కుందా నెల్లూర్ నీటి సంఘం అధ్యక్షులు చుక్క కొండయ్య, టంగుటూరు తెదేపా మహిళ లీడర్ షేక్ షర్మిల, గుజ్జల ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, జయచంద్ర రెడ్డి, టంగుటూరు కొండయ్య, అహమద్ భాష, మండెం నాగరాజు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ప్రశాంత వాతావరణంలో జీవించాలి



ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలకు చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబును మండల కేంద్రమైన ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మంగళవారం సిద్ధవటం మండల నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు స్థానిక నాయకులతో మాట్లాడుతూ ఇరు మండలాల్లోని గ్రామ ప్రజలు ఎటువంటి తగాదాలకు గాని ఘర్షణలకు గాని పోకుండా ప్రశాంత వాతావరణంలో జీవించాలని కుటుంబాలను పిల్లలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా మసులుకోవాలని అసాంఘిక చర్యలకు పాల్పడకూడదని అందుకు స్థానిక నాయ కులు సహకరించాలని తెలియజేశారు. అదేవిధంగా గ్రామాల్లో ఏవైనా సమస్యలు గానీ ఉన్నట్లయితే తనకు గాని తన పోలీసు సిబ్బందికి గాని తెలియజేసి పరిష్కరించుకోవాలని తక్షణమే పరిష్కారం దొరుకుతుందని అంతఃకరణ శుద్ధితో ఎల్లవేళలా ప్రజల కోసం బాధ్యతలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. అక్రమ రవాణాను అరికట్టేందుకు స్థానిక ప్రజలు స్థానిక నాయకులు తమకు సహకరించాలని ముందస్తు సమాచారం అందించాలని గృహ అవసరాలకు నిర్మాణాలకు మాత్రమే స్థానికులు ఇసుకను తరలించుకోవాలని ఇసుక రవాణాకు ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం షరతులు కచ్చితంగా వర్తిస్తాయని ఇందులో ఎటువంటి సందేహము లేదని ఆదేశాలను ధిక్కరించి ప్రవర్తిస్తే చట్టపరంగా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని కావున ప్రజలు గుర్తుంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## నిజ జీవిత విషయాలను ప్రతిబింబించే మహా కావ్యం రామాయణం



రాజంపేట, మేజర్‌న్యూస్ సమాజంలోని ప్రతి మానవుని నిజ జీవితానికి సంబంధించిన విషయాలను ప్రతిబింబించే మహాకావ్యం రామాయణం అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగాగల ఎర్రబల్లి కోదండ రామాలయంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుండి ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ టి. గోపి బాబు పర్యవేక్షణలో జరుగుతున్న కార్యక్రమంలో గంగనపల్లి వెంకటరమణ మంగళవారం రామాయణ విశిష్టత పైన ధార్మికోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణంలోని ప్రతి పాత్ర మనకు జీవితంలో ఎదురయ్యే ప్రతి సన్నివేశాలకు, సంఘటనలకు ప్రతీకగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. రామాయణం మానవాళికి అందించే అనేక రకాల సందేశాలను ఆయన సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉల్లంగి నాగరాజు, కమిటీ సభ్యులు పంతుల లోకేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 27న విద్యుత్ చార్జీల బాదుడిపై వైయస్సార్సీపి పోరుబాట

### ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి

రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట అకేపాటి భవన్ లో మంగళవారం ఎంఎల్ఏ అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఆకేపాటి అమర నాథ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారం లోకి రాక మునుపు ఎన్నో హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలో వచ్చిన ఆరు నెలల్లోనే మూడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచిందనీ, ఎస్సీ కాలనీలలో విద్యుత్ కనెక్షన్లు తొలగించి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు 27న విద్యుత్ చార్జీల బాదుడిపై వైయస్సార్సీపి పోరుబాట నిర్వహించ నున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ర్యాలీలు నిర్వహించి విద్యుత్ స్టేషన్‌ల ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొనగా విద్యుత్ పోరు బాట పోస్టర్లను విడుదల చేశారు.

## క్రైస్తవులకు సీఎం వరాల జల్లు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ నందు క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం నారా చంద్రబాబు నాయుడు విచ్చేయగా అన్నమయ్య జిల్లా,మదనపల్లె నుండి అంతర్జా తీయ మత బోధకులు బోనాసి జాన్ బాబు దంపతులు హాజరయ్యారు.ఇందులో భాగంగా వారు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు,ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు క్రైస్తవులకు వరాల జల్లు కురిపించడంపై హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా పాస్టర్లకు గౌరవ వేతనం,క్రైస్తవుల సమాధులకు స్థలాల కేటాయింపు,చర్చిల నిర్మాణాలకు రుణాల మంజూరు, గుంటూరులో క్రిస్టియన్ భవన్ నిర్మాణం వంటి హామీలను క్రిస్టియన్లకు వరాల రూపంలో అందించడం ఓ కానుకగా భావిస్తున్నా మన్నారు.కూటమి ప్రభుత్వం క్రిస్టియన్ల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోం దన్నారు.మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సైతం క్రిస్టియన్లల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఆయన కూడా నియోజకవర్గంలోని క్రైస్తవులకు ఇళ్ల స్థలాలు,స్మశాన వాటికకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారని కొనియాడారు.ఇక విజయవాడలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తాము పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

## ప్రేమ, శాంతి, త్యాగాల ప్రతీక క్రిస్మస్

### చమర్తి జగన్‌మోహన్ రాజు

రాజంపేట, మేజర్ న్యూస్ విశ్వ మానవాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు, ప్రేమ మూర్తి ఏసుక్రీస్తు అని,తన బోధనలతో మానవాళిని సన్మార్గంలో నడిపిన దయామయుడు ఏసుక్రీస్తు అని అన్నారు. ఈ క్రిస్మస్ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపాలని ప్రతి ఇంట అదనపుకాంతులు వెదజల్లాలని ఆకాంక్షించారు. స్నేహ బంధాలు, ప్రేమాను రాగాలు మరింతగా పెంచుకోవడం పండుగలు మరింతగా దోహద పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## పిఎస్‌టియు డైరీని ఆవిష్కరించిన మంత్రి




రాయచోటి ప్రతి నిధి, మేజర్ న్యూస్: ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 2025 డైరీని మంగళవారం రాయచోటిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ప్రగతి శీల రాష్ట్ర అధ్యక్షులు జమాల్ రెడ్డి , రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పిసి రెడ్డన్న కూటమి ప్రభుత్వం పెట్టిన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా జనవరి 2న జరిగే క్యాబినెట్ సమావేశంలో ప్రకటించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రికి విన్నవించారు. 12వ పిఆర్సి 2023 జూలై నుండి ఇవ్వాలని, కమిషన్ ఆలస్యమవు తున్న నేపథ్యంలో 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయరెడ్డి, రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ మజహరుల్ హక్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునిరెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి జక్రియా బాషా, ఆర్థిక కార్యదర్శి రాజగోపాల్, జిల్లా కార్యదర్శి ఎస్ఎండి గౌస్, షబ్బీర్ అహ్మద్, జిల్లా కేంద్రం రాయచోటి అధ్యక్షుడు హబీబుర్ రెహమాన్, బాలాజీ, నరసింహ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి అన్నమయ్య జిల్లామండల బాధ్యులు పాల్గొన్నారు.

### ప్రకటన

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం హసనాపురం గ్రామం గొల్లపల్లి లో వెలసిన శ్రీ రామాలయం ను దేవాదాయచట్టం 30/87ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజుల లోపు రాయచోటి లోని అన్నమయ్య జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడు

## రాష్ట్ర ప్రజలపై రూ 16 వేల కోట్ల భారం ... పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి
## 27న ఏపిఎస్ పి డిసిఎల్ కార్యాలయం వద్ద నిరసన

### మీడియా సమావేశంలోవైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఐదేళ్ల పాటు విద్యుత్ చార్జీలు పెంచమని పదే పదే చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యుత్ చార్జీలు పెంచారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మి ఓట్లేసిన ప్రజలకు కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల రూపంలో షాక్ ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల పై రూ.16 వేల కోట్లకు పైగా విద్యుత్ చార్జీల భారాన్ని మోపారన్నారు. డిసెంబర్ నుండి వస్తున్న కరెంట్ బిల్లులు ప్రజల నడ్డి విరిచేలా ఉన్నాయన్నారు. ఈ ప్రభుత్వంలో ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు అమాంతంగా పెరిగడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారన్నారు. ఇదే సమయంలో విద్యుత్ బిల్లులు సైతం తడిసి మోపెడు అవుతున్నాయన్నారు. పెరిగిన విద్యుత్ బిల్లులను ఎలా చెల్లించాలో తెలియక, సకాలంలో చెల్లించలేక ప్రజలు అవస్థలు పడుతున్నా కూటమి ప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా మిన్నకుండి పోతోందన్నారు.

**హామీని విస్మరించిన చంద్రబాబు**

తాము అధికారంలోకి వస్తే ఐదేళ్లు విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి మాట తప్పి ప్రజల నడ్డి విరుస్తున్నారని శ్రీకాంత్ రెడ్డి మండి పడ్డారు. అవసరమైతే చార్జీలను తగ్గిస్తామంటూ బూటకపు హామీలను ఇచ్చారన్నారు. వినియోగదారులే విద్యుత్తు ను అమ్మేలా చేస్తానని చంద్రబాబు ప్రగల్భాలు పలికిన విషయాన్ని గుర్తు చేశారు. అబద్ధపు వాగ్ధానాలు చేసి ప్రజలతో ఓట్లెయించుకుని ప్రజలను బాధేస్తున్నారన్నారు. ప్రజలకు పథకాలు ఏమీ ఇవ్వకపోగా, ప్రజల నుంచే వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పిన షూరిటీ అంతా బోగస్ అని, బాదుడు మాత్రం గ్యారెంటీ గా ఉందన్నారు.

**ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కొనసాగించాలి**

ఎస్‌సి, ఎస్‌టి కు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి ప్రాంతాలలో బలవంతంగా విద్యుత్ చార్జీల వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలపై మీకిదేనా ప్రేమ అని కూటమి ప్రభుత్వ పెద్దలను ఆయన ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ నుఅందించారన్నారు. రాయచోటి నియోజక వర్గంలోనే 6 వేలకు పైగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులను అందించామని, ఇప్పుడు అరకొరగా అందిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.

**అంబేద్కర్‌ను అమిత్‌షా విమర్శించినా నోరు మెదపడం లేదు**

కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో అంబేద్కర్ ను విమర్శించినా టిడిపి నేతలు ఎందుకు నోరుమెదపడం లేదని ఆయన ప్రశ్నిం చారు.కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న కూటమి పార్టీలు ఒక గొప్ప వ్యక్తిని విమర్శిస్తుంటే ఈ విషయంపై ఎందుకు వారిని వివరణ ఆడిగేందుకు జంకుతున్నారన్నారు. వీళ్ళ పదవుల కోసం దేశాన్ని, రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారన్నారు.

**పోరుబాటను విజయవంతం చేయాలి**

విద్యుత్ చార్జీల పెంపును ప్రభుత్వం విరమించాలన్న డిమాండ్ తో ఈ నెల 27న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వైఎస్ఆర్ సిపి పోరుబాటను విజయవంతం చేయాలని ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వైఎస్ఆర్ సిపి నాయకులతో కలసి విద్యుత్ ఛార్జీల పెంపుపై వైఎస్ఆర్ సిపి పోరుబాట పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, రామాపురం జెడ్‌పిటిసి మాసన వెంకట రమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్ బాష,మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సాదక్ అలీ,రియాజుర్ రెహమాన్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు,మాజీ కో ఆప్షన్ సభ్యులు జాఫర్ అలీ ఖాన్,జి ఎం డి ఇర్షాద్, అబుజర్, నవాజ్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం మార్గం కోసమే రెవెన్యూ సదస్సులు

### తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట మండలం పెద్దకారం పల్లె నందు పర్యటిస్తూ రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ఎంతోమంది రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, వారి సమస్యలను గ్రామంలోకి వచ్చి ఆ సమస్యకు పరిష్కారం, మార్గం చూపేలా రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయని రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తెలియజేసారు. కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, మాజీ సర్పంచ్ దొరబాబు, మేడా జానకిరామ్, పార్లమెంట్ తెలుగుయువత అధికార ప్రతినిధులు జగదాభి పాండురాజు, పరశురాం నాయుడు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,రామ్మోహన్, తేజా ఆనంద్, రామ్మోహన్ పాల్గొన్నారు.

# పాము కాటుతో మహిళ మృతి



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెద్ద లేబాక గ్రామంలో సోమవారం తెల్లవారుజామునకు 4 గంటలకు ఇంట్లో నిద్రపోతున్న పెండ్లిమర్రి గంగమ్మ కు (60) పాము కరవడంతో తమ కొడుకు కుటుంబ సభ్యులు వెంటనే కమలాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తీసుకెళ్లారని అక్కడ వైద్యులు చూసి మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ కు తరలించారు, చికిత్స పొందుతూ పాము కాటుకు గురైన గంగమ్మ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి




కమలాపురం మేజర్‌న్యూస్ : కమలాపురం 3వ సచివాలయ పరిధిలోని గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. మాట్లాడుతూ, మినుము మరియు సెనగ పంటలలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగింది. భూసార పరీక్షలు ప్రాధాన్యతను ప్రతి రైతు తెలుసుకొని తద్వారా ఎరువులు వాడినట్లయితే మంచి దిగుబడిని సాధించవచ్చని తెలిపారు. జిగురు అట్టలు మరియు లింగాకర్షక బుట్టలు వాడకం వలన రసం పీల్చే పురుగులు, లద్దె పురుగు, శనగపచ్చ పురుగు నివారణకు దోహదపడతాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి ఆరోగ్యవంతమైన పంటను పండించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే వివిధ ద్రావణాలు మరియు కషాయాల తయారీని గూర్చిన కరపత్రాలు రైతులకు అందజేయడం జరిగింది. శనగ పంటలో ఆకుమాడు తెగులు మరియు వేరుకుళ్ళు తెగులు ఉధృతిని బట్టి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. వీటి నివారణకు హెక్షా కేనజోల్ 2 ఎం.ఎల్ ఒక లీటరుకు, లేదా కార్బన్డిజం మరియు మ్యాంగోజప్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని లేదా ప్రోపి కెనజోల్ 1ఎం.ఎల్ ఒక లీటర్ నీటికి కలిపి మొక్కల మొదలు బాగా తడిచేలాగా పిచికారి చేయాలని తెలిపారు. జీవ నియంత్రణ కారకాలైన ట్రైకోడెర్మా విరిడి సుడోమోనాస్ వాడకం వలన భూమికి సంబంధించిన తెగుళ్ల నివారణకు దోహదపడతాయని తెలిపారు. కంది పంటను సాగు చేసే రైతులు వారి పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో సీడ్ ప్రొక్యూర్ మెంట్‌కు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ పంట నమోదు చేసుకోవాలని మరియు ఈ నెల ఆఖరి వరకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రీమియం అమౌంట్‌ను జమ చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఇందిర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లతా కుమారి, రైతులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ ఈశ్వరిదేవి ఆరాధన



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మనమరాలు శక్తి స్వరూపిణి జగన్మాత శ్రీ ఈశ్వరిమహాదేవి అమ్మవారి 235వ ఆరాధన గురుపూజా ముఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర శివకుమార్ స్వాముల వారి ఆధ్వర్యంలో భక్తుల కోలాహలము నడుమున కన్నుల పండగ జరిగింద దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి బి.వి.జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నెల్లూరు కోలాటం నృత్య బృందలా చేత కోలాటం తో ఆకట్టుకోగా జగన్మాత ఈశ్వరి మహాదేవి మాలా దీక్ష అలంకరణ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళా మాతృమూర్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో చేపట్టారు సాయంత్రం సహస్ర దీపాలంకరణ పూజా కార్యక్రమాలతో అమ్మవారిని తనివి తీరా భక్తులు సేవించారు రాత్రికి అమ్మవారి సింహ వాహనంపై గ్రామోత్సవం,హరికథ కాలక్షేపము నిర్వహించారు. ఈ ఆరాధన మహోత్సవములకు స్థానిక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మండల నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, సాంబశివరెడ్డి, పూజ శివయ్య యాదవ్, మేకల సుధాకర్, నాగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# బిజెపి,టిడిపి, వైసిపి ,జనసేన పార్టీలు పుట్టకముందే బీసీల సాధికారత గురించి ఆలోచించింది కాంగ్రెస్ పార్టీ

### ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి

వేంపల్లి, మేజర్‌న్యూస్: దేశంలో టిడిపి వైకాపా బీజేపీ జనసేన పార్టీలు పుట్టకముందే బీసీల అభ్యున్నతి, సాధికారత గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచించిందని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు బీసీలకు విద్య, ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1793 లో జీవో జారీ చేసింది. అప్పటికి ఇప్పుడున్న పార్టీలు పుట్టనేలేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు రాజకీయాలలోకి రాలేదన్నారు జగన్ ఈ భూమి మీదికే రాలేదు అన్నారు. ఈ రిజర్వేషన్ల వలన లక్షలాదిమంది బీసీలు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొంది ఉన్నత జీవన ప్రమాణాలతో జీవిస్తున్నారన్నారు. 1993లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బీసీలకు స్థానిక ప్రభుత్వాలలో 34 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. దాని పర్యావసానంగ లక్షలాదిమంది బీసీలు వార్డ్ నెంబర్లు, సర్పంచులు ,ఎంపీటీసీలుగా, మండల పరిషత్ అధ్యక్షులుగా, జడ్పిటిసిలుగా జిల్లా పరిషత్ చైర్మన్లుగా, కౌన్సిలర్లుగా, మున్సిపల్ చైర్మన్‌లుగా, కార్పొరేటర్‌లగా మేయర్లుగా ఎన్నికయ్యారన్నారు. 2008లో రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ఎ స్సీ ఎస్టీలతో సమానంగా బీసీ లకు కూడా ఫీజు రియంబ ర్స్మెంట్ స్కాలర్షిప్ పథకాలు ప్రవే శపెట్టడం జరిగిందని అన్నారు. బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వర్థంతి కార్యక్రమాలను అధి కారపూర్వకంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది అన్నారు కాబట్టి బీసీల ఆర్థిక ,సాంఘిక, రాజకీయ సాధికారత గురిం చి ఆలోచించి అమలు చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు బీసీల పట్ల టిడిపి వైకాపా పార్టీలది కపట ప్రేమ,ముసలి కన్నీరు కారుస్తున్నా యన్నారు. ఇప్పటికైనా బీసీల పట్ల టిడిపి కూటమికి ప్రేమ ఉంటే బీసీ కార్పొరేషన్లకు నిధులు విధులు అధికారాలు ఇవ్వాలని తులసిరెడ్డి హితవు పలికారు



# 2వ పిఆర్సి కమిషన్ నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలి

### ఏపిటిఎఫ్ డిమాండ్




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల ఏపిటిఎఫ్ రీజియన్ కార్యాలయం నందు మంగళవారం ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగస్తులకు 12 వ పి ఆర్ సి కమిషన్ ను నియమించి మధ్యంతర భృతి 30శాతం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే స్టేట్ కౌన్సిలర్ భాస్కరరెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఆదివారం సెలవు ఇవ్వక పోవడం వలన మానసికము గా ఒత్తిడికి గురికావడం జరుగుతుంది అని తెలిపారు. సెలవు రోజుల్లో పని చేసిన ఉద్యోగస్తులకు రావలసిన సంపాధిత సెలవులు మంజూరు చేయాలని జిల్లా కార్యదర్శి రమణారెడ్డి కోరారు. ఈ సమావేశం నందు సత్తార్, సుబ్బయ్య,రామభూపాలరెడ్డి,రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, నాగసుబ్బారెడ్డి కృష్ణారెడ్డి, అన్వర్ భాష, వెంకటరామిరెడ్డి, గోపాలరెడ్డి,రామమోహనరెడ్డి, సుబ్బారెడ్డి లు పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్

వేంపల్లె మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వంలో బ్యాంకుల నుండి ఇస్తున్న సబ్సిడీ రుణాలను నాయీ బ్రాహ్మణులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో నాయీ బ్రాహ్మణులతో రాష్ట్ర డైరెక్టర్ వేణుగోపాల్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సబ్సిడీ రుణాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కడప పార్లమెంటు పరిధిలో 5వేలు మంది నాయీ బ్రాహ్మణులకు రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జనవరి నెల నుండి కూటమి ప్రభుత్వం రుణాలు ఇస్తుందని చెప్పారు. రుణాలు మంజూరు కు తాను కృషి చేస్తాను అన్నారు. చంద్రబాబు నాయీ బ్రాహ్మణుల కోసం అహర్నిశలు పని చేస్తున్నట్లు చెప్పారు. రాయితీ రుణాలకు క్రాఫ్ ఇన్సూరెన్స్ కు ఏలాంటి సంబంధం లేదన్నారు. నాయీ బ్రాహ్మణుల షాపులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ఇస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి నాయీ బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రూపు గా వెళ్లి షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని అధికారులను కోరాలని కోరారు. సొంతగా షాపులు ఏ ఒక్కరూ పెట్టుకోలేదని అందరూ బాడుగలకు గదులను తీసుకొని షాపులను పెట్టుకొన్నట్లు డైరెక్టర్ దృష్టికి నాయీ బ్రాహ్మణులు తెచ్చారు. ఉచిత విద్యుత్ పై విద్యుత్ ఎస్ఇ తో చర్చించడం జరుగుతుందని డైరెక్టర్ హామీ ఇచ్చారు. బ్యాంకులో



తీసుకొనే సబ్సిడీ రుణానికి ఎలాంటి షూరిటి లేదన్నారు. ఇళ్లు లేని నాయీ బ్రాహ్మణులకు సొంత ఇల్లు, స్థలం కూడ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ అనుకూలంగా ఉన్న వ్యక్తికి పదవి రావడం అదృష్టం అన్నారు. నాయీ బ్రాహ్మణులకు అందరికి ఒక్కే చోట ఇంటి స్థలం ఏర్పాటు చేసేందుకు టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి తో మాట్లాడి కాలనీని ఏర్పాటు చేస్తామని రామమునిరెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర డైరెక్టర్ వేణుగోపాల్ ను నాయీ బ్రాహ్మణులు అందరూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత మహమ్మద్ ఇనాయతుల్లా, రత్నం, బిసి నాయీ బ్రాహ్మణ సాధికారత సభ్యుడు గండికోట శివ, బాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

### వేంపల్లి తహశీల్దార్ హరినాద్ రెడ్డి



వేంపల్లి,మేజర్‌న్యూస్: వేంపల్లి పట్టణంలోని చింతలమడుగుపల్లె గ్రామంలో రెవెన్యూ అధికారులు 8వ సచివాలయంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజలు తమ సమస్యలను తహశీల్దార్ హరినాద్‌రెడ్డికి విన్నవించారు. ఈ సదస్సులో వ్యవసాయ, భూ సంబంధిత, పట్టాల రిజిస్ట్రేషన్, పన్నులు, స్థలాల నిర్వహణ వంటి పలు సమస్యలను ప్రజలు, రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయ రామిరెడ్డి పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను అతి తొందరలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హరినాద్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సింగారెడ్డి జయచంద్రారెడ్డి, గిరిధర్ రెడ్డి, చావలి శేఖర్ , సింగారెడ్డి చిన్న ఓబుళరెడ్డి, ఎద్దుల శేషారెడ్డి, రామాంజనేయులు, గొందిపల్లె గణేష్, దాసిరెడ్డి, పీవి రమణ, నాగేష్, నాగముని, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ లోకేష్, సర్వేయర్లు సి.గంగయ్య , శంకర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ కొండయ్య, మల్లేష్ నాయక్, కిరణ్ కుమార్, మాధవిలత, పార్వతి, బేబి, వీఆర్వోలు రవీంద్రనాథ్ రెడ్డి, బషీర్ బాబా, ఓబయ్య, రామాంజనేయ రెడ్డి, సుబ్బరాయుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయంలోని బాలుడిని కాపాడిన మెడికల్ ఆఫీసర్

తంబళ్లపల్లె మేజర్ న్యూస్. ప్రాంతం ఏదైనా ప్రమాదం జరిగిన చోటే వైద్య సేవలను ఓ విద్యార్థిని ప్రాణాపాయం నుండి కాపాడిన వెంకట రామయ్యకు ప్రశంసలందుకున్న సంఘటన జిల్లా సరిహద్దులో వెలుగు చూసింది. తంబళ్లపల్లె సిహెచ్సిలో మెడికల్ ఆఫీసర్ గా పని చేస్తూ కొందరి స్వార్థ ఫిర్యాదుతో బి కొత్తకోటకు డిప్యూటేషన్ పై వెళ్లిన డాక్టర్ వెంకట్రామయ్య మంగళవారం తన సొంత పనులపై కదిరి వెళ్లి తిరిగి వస్తుండగా జిల్లా సరిహద్దు ఈదుల వంక పేపర్ ఫ్యాక్టరీ సమీపంలో హైవే రోడ్డులో కోనేటివారి పల్లెకు చెందిన చిన్నా(16) తన గ్రామం నుండి ద్విచక్ర వాహనంలో హైవే రోడ్డు పైకి రాగా అదే సమయంలో మదనపల్లి నుండి కదిరి వైపు వెళ్తున్న ఓ లారీ చిన్నాను తప్పించబోయి రోడ్డు సైడ్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో చిన్నా తీవ్రంగా గాయపడి రోడ్డుపై పడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఆ సమయంలో స్థానికంగా గల ప్రజలు చేసేది లేక దిక్కులు చూస్తూ ఉండి పోయారు. అదే సమయంలో డాక్టర్ వెంకట్రామయ్య విషయం తెలుసుకొని తన వాహనం నుండి దిగి వెంటనే ఆ బాలునికి సిపిఆర్ చేయడంతో పాటు వెంటనే అంబులెన్స్ కు ఫోన్ చేయమని పురమాయించి బాలుల్ని ఆసుపత్రికి తరలించడానికి సహకరించాడు. వెంకట్రామయ్య సిపిఆర్ చేస్తున్న సమయంలో ప్రజలు అతనిని డాక్టర్



గా గుర్తించి ఆయన చేసిన సేవ చూసి ఆ బాలుని పాలిట దేవుడిలా వచ్చావని ప్రశంసల జల్లు కురిపించారు. ప్రాంతం ఏదైనా తనకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కోసం ఆయన సేవ చేస్తే ఆయనకు డిప్యూటేషన్ ఓ బహుమతి దక్కింది. ఆసుపత్రిలో మాత్రం గత శుక్రవారం పండుగ పేరుతో ఆసుపత్రిలోనే మాంసాహార వంట వార్పు చేసి ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రి సమీపంలోని బాలకవారిపల్లెకు చెందిన రంగారెడ్డి వైద్యం కోసం వస్తే పట్టించుకోక మీటింగులు, డిన్నర్ పేరుతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా పట్టించుకునే నాధుడే లేడు..

# పురుషోత్తం రెడ్డి - సాహితీ రెడ్డిలను ఆశీర్వదించిన మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి

వేంపల్లి మేజర్ న్యూస్: వేముల కొత్తపల్లి వైసిపి నేత వెన్నపూస వెంకట్రామిరెడ్డి కుమారుడు పురుషోత్తం రెడ్డి సాహితీ రెడ్డిల వివాహానికి మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వేముల మండల అధ్యక్షుడు సాంబశివరెడ్డి వైఎస్ఆర్సిపి నేతలు పాల్గొన్నారు.




## నాభర్త వైద్యానికి ఆర్థిక సాయం చేయండి

### - బాధితుడి భార్య రేష్మా దాతలకు విజ్ఞప్తి

మదనపల్లె,మేజర్ న్యూస్ : దయగలిగిన దాతలు ఆర్థికంగా సహాయం చేసి తన భర్త ప్రాణాలను కాపాడాలని బాధితుడి భార్య రేష్మా విజ్ఞప్తి చేశారు.మంగళవారం స్థానిక ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన భర్త జమీర్ (37) గడిచిన రెండు సంవత్సరాలనుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు.దింతో ఆంధ్ర ప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రంలోని మదనపల్లె ఆస్పత్రులలో వైద్యం చేయించుకోవడం జరిగిందని తెలిపారు.అయితే తిరుపతి స్విమ్స్ వైద్యులు చేసిన పరీక్షల్లో క్యాన్సరుగా నిర్ధారణ చేశారని,ఆపరేషన్ చేయించు కోవాలని ఇందు కోసం రూ.5 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికే తమ కుటుంబం కూలీ చేసుకుని జీవనం సాగిస్తున్న పరిస్థితుల్లో భర్త అనారోగ్యంతో మరింతగా ఆర్థికఇబ్బందుల్లో ఉన్నామన్నారు. ఇప్పటికె సుమారు రూ.2 లక్షకు వైద్యం కోసం అప్పులు చేసి ఖర్చు చేశా మన్నారు. తమకు ఇద్దరు పిల్లలు ఉంటే కొడుకు అనారోగ్యం కారణంగా చనిపో యాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకోసం మదనపల్లి కెనరా బ్యాంకు ఖాతా నెంబర్ 2371108014445,ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్,సి.ఎన్.ఆర్.బి 0002371 లేదా ఫోన్ పే నెంబర్లు 9642931474, 6362733102కు సహాయాన్ని అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకొన్నారు.

## అధికారుల సహకారంతో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కారం నా బాధ్యత అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు. మంగళవారం ఆయన పొన్నీటి పాళ్యం పంచాయతీ,చిప్పిలి నందు విస్తృతంగా పర్యటించారు. ముందుగా టిడిపి యువ నాయకులు బీదం గురునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి జీవి నాయుడు, ఈశ్వర్‌నాయుడు, జెసిబి మధు, ఎమ్మార్పీఎస్ వాసు, నీరుగుట్టు వారిపల్లి శీన,రెడ్డి రాయల్, డాన్స్ రెడ్డెప్ప, సిమెంట్ రమణ, శశి, కురువంక వినోద్, సోమశేఖర్, దాము, గంగులు, శంకర, చంద్రశేఖర్, ఖాదర్ బాషా, కిరణ్, రజిని, నవీన్, చిప్పిలి నయాజ్ స్వాగతం పలికారు. ఇందులో భాగంగా చిప్పిలి బండపై చాలా సంవత్సరాలుగా ఉన్న దారి సమస్యను ఆయన సామరస్యంగా పరిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.ఎక్కడైనా ఇరు వర్గాల మధ్య సమస్య వస్తే వాటిని సున్నితంగా పరిష్కరిస్తామన్నారు.నియోజకవర్గ ప్రజలంతా తనకు ఒక్కటేనన్నారు. సమస్యలను అధికారుల సహకారంతో సత్వరం పరిష్కరిస్తున్నామని, నియోజకవర్గ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. చిప్పిలి బండపై ప్రజల దారి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే, అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్య పెంచండి

### ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి



తంబళ్లపల్లె మేజర్ న్యూస్. తంబళ్లపల్లె మండలం లో జరిగే ఉపాధి హామీ కరువు పనులలో కూలీల సంఖ్య పెంచాలని క్షేత్ర సహాయకులను ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఉపాధి హామీ సిబ్బందితో జరిగిన సమీక్షలో పంచాయతీల వారీగా చేసిన పనుల వివరాలు, చేయాల్సిన పనుల పై సుదీర్ఘంగా చర్చించారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని అదేవిధంగా పల్లె పండుగ కార్య క్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులు, గోకులాల నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. గోకులాల నిర్మాణాలు సంక్రాంతికి పూర్తి చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఉపాధి హామీలు చేపట్టే పనులు రైతులకు ఉపయోగ పడేలా ఉండాలని మొక్కల పెంపకం, సంరక్షణపై చొరవ చూపాలన్నారు. ఈ సమీక్షలో ఏపీవో అంజనప్ప, ఈసీ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు శంకర, శేఖరమ్మ వెంకటరమణ, నాగార్జున క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## ధ్యానంతో ప్రయోజనాలు మెండు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : మన మనస్సు ఆందోళన నుండి విముక్తి పొందేలా ప్రశాంతత, శాంతి ధ్యానం వల్ల కలుగుతుందని దివ్య బాబాజీ సుషుమ్నా క్రియా యోగా ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ అల్లూరి ఉమాదేవి, ప్రతినిధి మాధురి లక్ష్మి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో కుల సచివులు ఆచార్య పి పద్మ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుషుమ్నా క్రియ అనేది 4 రకాల ధ్యానాల కలయిక అని వివరించి అవగాహన కల్పించారు. ధ్యానం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు. కళ్ళు కాకుండా కనుబొమ్మల మధ్య దృష్టి కేంద్రీకరించాలని, శ్వాసపై దృష్టి నిలపాలని సూచించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో మైథిలి మాట్లాడుతూ మానసిక పరిశుభ్రతకు ఇది ఒక ముఖ్యమైన పద్ధతన్నారు. ప్రశాంతతతో కూడిన మనస్సు, ఏకాగ్రత, అవగాహన స్పష్టత, సమాచార అభివృద్ధి, మానసిక నైపుణ్యాలు ధ్యానం వల్ల వృద్ధి చెందుతాయన్నారు. వసతి గృహంలో విద్యార్థులచే ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి డా.అనూ ప్రసన్న విద్యార్థులు, సిబ్బంది , వసతి గృహ కార్మికులు పాల్గొన్నారు..



## పంచాలమర్రి రెవిన్యూ సదస్సుకు స్పందన




తంబళ్లపల్లె మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం పంచాలమర్రి పంచాయతీ లో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఉదయం తాసిల్దార్ హరికుమార్ ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు రైతులు, చెరువు ఆయకట్టుదారుల నుండి తమ భూములకు రెవిన్యూ రికార్డులలో సవరణ చేయాలని, భూముల రీ సర్వే తో పలు సమస్యలు ఏర్పడ్డాయని వాటిని పరిష్కరించాలని, పంచాలమర్రి చెరువు కాలువ ఆక్రమణ తొలగించాలని గ్రామసభలో ఫిర్యాదు చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి వెంటనే సంబంధిత అధికారుల సహకారంతో పరిష్కరిస్తామన్నారు. ఈ సదస్సులో డిటి రవీంద్ర, ఆర్ఐ ముద్దుకృష్ణ, సర్వేయర్ నరేంద్ర, దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట, ఫారెస్ట్ అధికారి రామరాజు వీఆర్వో వెంకటేష్, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## గోల్డెన్ వ్యాలీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కురబలకోట, మేజర్‌న్యూస్ : మండలంలోని అంగళ్లు సమీపంలోని గోల్డెన్ వ్యాలీ విద్యాసంస్థల నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలను గోల్డెన్ వ్యాలీ విద్యాసంస్థల్లోని బిఎస్ మోడల్ హైస్కూల్ నందు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఏంజిల్ వేషధారణలో పాల్గొనే విద్యార్థులు శాంతా క్లాజ్ వేషధారణలో పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ వేడుకల్లో గోల్డెన్ వ్యాలీ విద్యాసంస్థల అధినేత ఎన్.వి.రమణా రెడ్డి,డైరెక్టర్ ఎన్.పిరావు,ప్రిన్సిపాల్ నారాయణ స్వామి,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ వేడుకలలో పాల్గొన్నారు.

## ప్రేమ, కరుణ, శాంతికి ప్రతిరూపం క్రిస్మస్

### క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: ప్రేమ, కరుణ, శాంతికి ప్రతి రూపం క్రిస్మస్ అని ప్రతి ఒక్కరు క్రీస్తు సూక్తిని పాటించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్ మస్ అని దైవ కుమారుడి త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని లోక రక్షకుడైన ఏసు ప్రభువు రాష్ట్ర ప్రజ లందరి పైన తమ చల్లని దీవెనలు అందించాలని కోరు కుంటున్నానన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు, క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## వేంపల్లి లో అధునాతనంగా పెయిడ్ పార్కింగ్ సర్వీస్



వేంపల్లి, మేజర్‌న్యూస్: వేంపల్లి పట్టణంలో అధునాతన వసతులతో టూ వీలర్ మరియు ఫోర్ వీలర్ పెయిడ్ పార్కింగ్ సర్వీసును ప్రారంభిస్తున్నట్లు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర పెయిడ్ పార్కింగ్ యజమాని చల్లా బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు. తమ వద్ద 24 గంటల పాటు సీసీ కెమెరా నిగా పర్యవేక్షణలో వాహనాల పై నిఘా ఉంచుతామని ఎలక్ట్రిక్ వాహనాలకు చార్జింగ్ కూడా పెట్టుకోవడానికి వీలుగా తమ పార్కింగ్ ఏరియాలో అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు.ఈ అవకాశాన్ని చుట్టు పక్కల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

## శాంతి ప్రేమ కరుణ సందేశాలే క్రిస్మస్ పండుగ

రైల్వే కోడూరు(రూరల్) మేజర్ న్యూస్ : శాంతి ప్రేమ కరుణ ల ప్రబోధించిన మహనీయుడు యేసుక్రీస్తు జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను దేశంలోని క్రైస్తవులందరూ ఈ పండుగను జరుపుకుంటారు. ప్రతి ఏడాది డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను నిర్వహించేందుకు క్రైస్తవులు ఏర్పాటు చేసుకుంటారు. రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని క్రైస్తవ దేవాలయాలలో నూతన హంగులతో విద్యుత్ దీపాలంకరణ తో రంగు కాగితాలతో దేవాలయాలను అందంగా క్రైస్తవులు ముస్తాబు చేసుకుంటారు. క్రీస్తు పుట్టుకను తెలియజేసే పశువులపాక ఏర్పాటు చేసి అందులో బాల యేసును, యేసేపు, మరియమ్మల బొమ్మలను అందంగా రూపొందించి సర్వ మానవాళికి శాంతి ప్రేమను బోధించిన క్రీస్తు యేసు జన్మించి దాదాపు 2 వేల సంవత్సరాలపైగా దాటిందని ఆయన చరిత్ర తెలిసిన మహనీయుడు జన్మించిన నాటి నుండి క్రీస్తుశకం ప్రపంచావ్యాప్తంగా ప్రజలు పాటిస్తున్నారు. దేవుని కుమారుడిగా అలా జన్మించిన యేసుక్రీస్తు జననం పశువుల పాకలో జరిగింది. ప్రపంచవ్యాప్తంగా తనదైన కూడా తన్నుతాను తగ్గించుకునేందుకు ఏసుక్రీస్తు పశువుల పాకలో పుట్టినట్లు చరిత్ర చెబుతోంది. చిన్ననాటి నుండి ఎన్నో మహిమలు చూపుతూ దేవదేవుని కుమారుడిగా ప్రజల దృష్టిని క్రీస్తు ఆకర్షించారు. తాను పాపుల కొరకు వచ్చానని ప్రపంచానికి దాటి చెప్పారు. ఇదిగో కన్యక గర్భవతి అయి ఆయన కుమారుని కనును. ఆయనకు ఇమ్మానియేలు పేరు పెట్టుదురు అని వాక్యం పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడింది. ఇది ప్రచారంగా క్రీస్తు యేసు జన్మించిన ఆ లేఖనం నెరవేరబడింది. లోకంలో పాపం అధికం కావడంతో మానవులను తన పోలిక చొప్పున రూపొందించిన దేవుడు వారిని రక్షించుటకై తమకు అత్యంత ప్రియమైన కుమారుడు లోకానికి పంపాడు. ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సోదరీ సోదరులు క్రిస్మస్ పండుగ వేడుకలను అంబరాలు సంబరాలతో పండుగను జరుపుకుంటారు. 24వ తేదీ అర్ధరాత్రి నుండి ప్రతి చర్చి నందు ప్రత్యేక ప్రార్ధనను ప్రారంభమవుతాయి. 25న ఉదయం, సాయంత్రం వేళల్లో అన్ని ప్రార్ధన మందిరాలలో క్రిస్మస్ ప్రత్యేక భక్తి గీతాలు ఆలపించటంతో పాటు ఇంటింటికి క్రీస్తు పుట్టుక సందేశాన్ని తెలియ జేస్తారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలంలోని ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్నటువంటి చరిత్ర కలిగిన క్రైస్తవ దేవాలయాన్ని అప్పటి జర్మనీ దొరలు అద్భుతంగా నిర్మించారు. నిర్మించిన దేవాలయాన్ని ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో చూపరలను చరిత్రకు పునాదిగా ఈ దేవాలయం అందరిని ఆకట్టుకుంటుంది. అయితే ఈ దేవాలయాన్ని చూసిన ప్రతి ఒక్కరూ ఒక్కసారిగా చరిత్ర వెనక్కు మరల్చగల పురాతన దేవాలయంలో రైల్వేకోడూరులో ప్రప్రథమంగా దక్షిణాంధ్ర లూథరన్ చర్చి ఒకటి. కుల మతాలు అతీతంగా మతాల సామరస్యానికి దీటుగా ప్రతి ఒక్కరూ ప్రార్థించే విధంగా ఈ దేవాలయ ప్రాముఖ్యత. తెలుస్తుంది.